PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 14-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 220 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## బెంగాలీలను మైనారిటీలు కానివ్వం: మోదీ

అస్తిత్వ పోరాటం: సొంత రాష్ట్రంలో బెంగాలీలు మైనారిటీలుగా మారే పరిస్థితి రానివ్వబోమని, తృణమూల్ కాంగ్రెస్ చేస్తున్న "బుజ్జగింపు రాజకీయాలకు" స్వస్తి పలుకుతామని హామీ ఇచ్చారు.

చొరబాటుదారులపై హెచ్చరిక: దేశ భద్రత దృష్ట్యా అక్రమ చొరబాటుదారులు వెళ్లిపోవాల్సిందేనని స్పష్టం చేశారు.

యూసీసీ అమలు: దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి (ఖజజ) అమలు చేస్తామని ప్రకటించారు.



2లో..

## ఆర్టెమిస్-2 వెనుక 'అమిత్' మేధస్సు



2లో..

## 'కూలి'పోతున్న బాల్యాన్ని కాపాడి.. బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట



2లో..

పెద్ద సంఖ్యలో చిన్నారులను అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టును రైల్వే పోలీసులు రట్టు చేశారు.

## ఏ కష్టానికి కుంగిపోని 'ఆశ'..!

తీరాన్ని అలలు తాకినట్లు ఆమె జీవితాన్ని కష్టాలు వెన్నంటాయి.. టీనేజ్‌లోనే ప్రేమ వివాహం.. గర్భిణిగా ఉన్న సమయంలో భర్త దూరం కావడంతో.. ఒక దశలో ఆత్మహత్యకు యత్నించినా.. ఆమె గానామృతాన్ని ఆస్వాదించే అదృష్టం ప్రపంచానికి ఉండటంతో మృత్యువును తప్పించుకొన్నారు. 'దమ్ మారో దమ్' అంటూ పాడి సంగీతాభిమానులను ఓలలాడించారు. 14 భాషల్లో వేలాది పాటలతో భారత చిత్రపరిశ్రమను అలరించారు. ఆమే ఆశా భోంస్లే..!





### ఆమె పాటలు మధుర జ్ఞాపకాలు.. ఆశా భోంస్లేకు ప్రముఖుల సంతాపం

**చిన్నప్పటి నుంచే..**

ఆశా మహారాష్ట్రలోని సాంగ్లీలో కళాకారుల కుటుంబంలో 1933 సెప్టెంబర్ 8న జన్మించారు. ఆమె తండ్రి దీననాథ్ మంగేష్కర్ థియేటర్ ఆర్టిస్ట్. అక్క లతా మంగేష్కర్. ఉమా, మీనా అక్కాచెల్లెళ్లు, హృదయనాథ్ సోదరుడు. ఆశా 9 ఏళ్ల వయస్సులోనే తండ్రిని కోల్పోయింది. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు అక్క లతా మంగేష్కర్‌తో కలిసి పాటలు పాడింది. క్లాసికల్, గజల్స్, రొమాంటిక్ ఇలా అన్ని రకాల పాటలను అలవోకగా పాడగలగడం ఆమెకు దేవుడిచ్చిన వరం.

16 ఏళ్ల వయసులో ఆమె తన అక్క లతా మంగేష్కర్ పీఏ 31 ఏళ్ల గణపత్‌రావ్ భోంస్లేను ప్రేమ వివాహం చేసుకొన్నారు. దీనిని లతా తీవ్రంగా వ్యతిరేకించారు. అక్కా చెల్లెళ్ల సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కానీ, ఆశాకు తొలి బిడ్డ పుట్టాక పుట్టింటి వారు ఆమె వివాహాన్ని ఆమోదించారు. కానీ, గణపత్‌కు మాత్రం ఆశా పుట్టింటి వారితో.. ముఖ్యంగా లతా మంగేష్కర్‌తో సంబంధాలు నెరపడం ఏమాత్రం ఇష్టం లేదు. దీంతో ఆశాను డబ్బు కోసం వేధించడం మొదలుపెట్టారు. మరోవైపు గణపత్‌రావ్ కుటుంబం గాయనిని ఇంటి కోడలుగా ఆమోదించలేదు. తన చిన్నకుమారుడు ఆనంద్‌ను కనబోయే ముందు అత్తగారి కుటుంబీకులు ఆశాను ఇంటి నుంచి వెళ్లిపొమ్మని చెప్పారు. మరోవైపు భర్త హింసాత్మక ప్రవృత్తితో ఆశా చాలా ఇబ్బందులు పడ్డారు.

**నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నం**

మూడో బిడ్డకు జన్మనివ్వడానికి ముందు.. ఆశాను ఆమె అత్తగారు ఇంటి నుంచి గెంటివేశారు. అనారోగ్యంతో ఆస్పత్రిపాలయ్యారు.

2లో..

## ముందు పురపోరు..

### తర్వాత పరిషత్, పంచాయతీ ఎలక్షన్స్..?





**కొత్త ఎలక్షన్ కమిషనర్ నియామకం తర్వాత ప్రాసెస్ స్పీడప్.!**

**స్థానిక యుద్ధానికి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్న కూటమి**

**పురపోరుతో స్టార్ట్ చేసి పల్లె పోరుతో లోకల్ ఫైట్‌ను ముగించే ప్లాన్**

స్టేట్ ఈసీ చీఫ్ పదవీకాలం ముగిసిపోయింది. కొత్త కమిషనర్ పోస్టింగ్‌కు కూడా కసరత్తు నడుస్తోంది. దీంతో ఏపీ పాలిటిక్స్‌లో స్థానిక పోరుపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇప్పటికే మున్సిపాలిటీల్లో అధికారుల పాలన నడుస్తోంది. గ్రామ పంచాయతీ పాలక వర్గాల గడువు కూడా ముగిసింది. ఎప్పటినుంచో ఎన్నికలకు ప్రిపరేషన్స్ జరుగుతున్నా.. లేటెస్ట్ డెవలప్‌మెంట్స్..లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ సూన్ అన్నట్లుగా మార్చేస్తున్నాయి. స్థానిక ఎన్నికల విషయంలో కూటమి సర్కార్ ప్లానేంటి? ముందు పురపోరు ..తర్వాత పరిషత్..చివరికి పల్లెపోరు కోసం..రూట్‌మ్యాప్ రెడీ చేసి పెట్టారా?

స్థానిక పోరు, మున్సిపల్ ఎన్నికలపై ఏపీలో ఎప్పటి నుంచో చర్చ జరుగుతోంది. ఆరు నెలలుగా ఏపీలో లోకల్ ఫైట్‌పై ఇంట్రెస్టింగ్ డిస్కషన్ కొనసాగుతోంది. ఈ ఏడాది స్టార్టింగ్‌లోనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు పెట్టాలని..కూటమి సర్కార్ భావించినట్లు వార్తలు వచ్చాయి. కట్ చేస్తే చాలా మున్సిపాలిటీల్లో పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తోంది. ఇక నెలలోనే పంచాయతీల పాలకవర్గాలు గడువు కూడా ముగిసింది.

2లో..

## జగన్‌ది ఉగ్రవాదాన్ని మించిన ఉన్మాదం: నిమ్మల



అమరావతి: ఉగ్రవాదాన్ని మించిన ఉన్మాదంతో జగన్ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. చంపేస్తాం, నరుకుతాం, అంతు చూస్తామంటున్నారని మండిపడ్డారు. "అధికారంలోకి వస్తే ఉన్నవి పడగొడతాం, పనులు ఆపేస్తాం అని జగన్ అంటున్నారు. పరిటాల రవి నుంచి వివేకా హత్య వరకు సాక్షులు ఎలా చనిపోతున్నారు. రంగా హత్యలో ప్రధాన నిందితుడి కుమారుడు ఎక్కడ ఉన్నారు డ్రగ్స్‌తో యువతకు ఉపాధి కల్పించడమే ఆయన పాలసీ. గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టాలి" అని అన్నారు.

## న్యాయవాది సుబ్బారావుపై గాయని మంగ్లీ ఫిర్యాదు



2లో..

పంజాగుట్ట: తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ న్యాయవాది సుబ్బారావుపై గాయని మంగ్లీ ఫిర్యాదు చేశారు. తన తరఫు న్యాయవాదితో కలిసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆమె.. లిఖిత పూర్వక ఫిర్యాదును పోలీసులకు అందజేశారు. ఇటీవల న్యాయవాది సుబ్బారావు తన కార్యాలయం వద్దకు వచ్చి రూ.10 లక్షలు డిమాండ్ చేశారని,

## 18న జులై శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల విడుదల



2లో..

## మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక: బండి సంజయ్



హైదరాబాద్: మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో బిల్లుకు మద్దతివ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించే పార్టీలకు మహిళలు బుద్ధి చెబుతారన్నారు. మహిళలకు చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు దశాబ్దాల నాటి కల అని, మహిళా రిజర్వేషన్ బిల్లుతో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చరిత్రాత్మకమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు మద్దతివ్వాలని బండి పిలుపునిచ్చారు.

2లో..

## తెలంగాణలో 'దోచుకో.. దాచుకో'

### ప్రభుత్వం నడుస్తోంది: కేటీఆర్



2లో..

## ప్రకాశం జిల్లాలో దారుణం.. 13 ఏళ్ల కూతురిపై తండ్రి అఘాయిత్యం



2లో..

# తలపడటం నాకు కొత్తకాదు!

పీ4 కార్యక్రమంపై 'వీకెండ్ కామెంట్'లో నేను చాకిరేవు పెట్టిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొంత సర్దుకున్నారు. దానివల్ల ఆయనకే మంచి జరిగింది. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన వారి నోటి వెంట పరుష పదాలు వెలువడకూడదని, ఆ పదవికి తగ్గట్టుగా హుందాగా వ్యవహరించాలన్న సూచనను రేవంత్‌రెడ్డి స్వీకరించారు. గతంలో మీడియాలో వెలువడే సలహాలు, సూచనలను గమనిస్తూ లోటుపాట్లను రాజకీయ నాయకులు సరిదిద్దుకొనే వారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జగన్‌రెడ్డి సొంత మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి మీడియాలో విభజన గీత ఏర్పడింది. అనుకూల, వ్యతిరేక మీడియా అన్న పదాలు వచ్చాయి. ఇప్పుడు అది కూడా పోయి శత్రు పక్షాలుగా పరిగణిస్తున్నారు.

"వాళ్లకు సినిమా చూపిస్తాం-- వీళ్లకు చుక్కలు చూపిస్తాం! మధ్యలో అడ్డొస్తే రప్పా రప్పానే. మొత్తంగా రాష్ట్రానికి, ప్రజలకు నరకం చూపిస్తాం. ఇందుకోసం మావిగన్లకు ఉచిత గొడ్డళ్ల పంపిణీ పథకం తీసుకొస్తాం!"... 2029 ఎన్నికల సందర్భంగా వైసీపీ విడుదల చేయబోయే మ్యానిఫెస్టో ఇంచుమించుగా ఇలాగే ఉండవచ్చు. ఐదారు రోజులుగా కొందరు వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు, హెచ్చరికలు గమనించిన వారికి ఇదే అభిప్రాయం కలుగుతుంది. '2029 తర్వాత ఎవరిని విధ్వంసం చేస్తారు? రాష్ట్రాన్నా? ప్రజలనా?' అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా ఇదే సందర్భంలో ప్రశ్నించడం గమనార్హం. 2029లో అధికారంలోకి వస్తే ఏం చేద్దామనుకుంటున్నారో మనసులో ఉన్నది దాచుకోకుండా వైసీపీ నాయకులు బయటకు చెప్పేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండి చంపుతాం--నరుకుతాం అంటున్నారంటే, అధికారంలోకి వస్తే ఎలా ప్రవర్తించనున్నారో చెప్పకనే చెప్పడమే. ఐదారు రోజులుగా ఆ పార్టీ నాయకులు కొందరు తమ నోటి తీట తీర్చుకుంటున్నారు. నన్ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. అయితే, వాటన్నింటినీ ఆశీర్వాదాల్లాగే తీసుకుంటున్నాను. బెదిరింపులు, దాడులు నాకు కొత్త కాదు. గత వారం 'వీకెండ్ కామెంట్'లో నేను చేసిన వ్యాఖ్య వైసీపీ నాయకుల పల్లదనానికి కారణం.

మా ఇళ్లలోని మహిళలను తిడతారా? అని కొంతసేపు... మమ్మల్ని తిడతారా... అని మరికొంత సేపు యాగీ చేస్తూ వచ్చారు. ఇంతకీ నేను ఎవరిని తిట్టాను అన్న విషయంలో ఆ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి కూడా క్లారిటీ లేకపోవడం విషాదం. పోలికలు, ఉపమానాల గురించి కూడా తెలియని ఘనాపాటీలు ఆ పార్టీలో ఉన్నారు మరి. ఒక వ్యక్తి ఎంత వెధవో చెప్పడానికి వాడికి తల్లికీ చెల్లికీ తేడా తెలియదు అని అంటాం. అంటే, తల్లులనూ చెల్లెళ్లను తిట్టినట్టు కాదు కదా? వారిని అలా చూడలేని వారిని మాత్రమే తిట్టినట్టు. ఈ క్రమంలోనే వైసీపీ నేతల మితిమీరిన ప్రభు భక్తిని ఎత్తి చూపేందుకు.. 'మీ భార్యలు భార్యలు కాదు, చెల్లెళ్లు అని జగన్‌రెడ్డి చెబితే... ఔను' అని వైసీపీ నాయకులు కొందరు తలలు ఊపడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పడానికే ఈ ఉపమానం వాడాను. ఇక్కడ తిట్టడం అంటూ జరిగిందంటే అది పురుషులనేగానీ మహిళలను కాదు కదా! విషయాన్ని సూటిగా అర్థం చేసుకోలేని వారిని నెల తక్కువ మనిషి అని అంటారు. కొన్ని సందర్భాలలో కొంత మంది రాజకీయ నాయకులను స్పైన్ లెస్, బ్రెయిన్ లెస్ అని ఉద్దండులైన అనేక మంది జర్నలిస్టులు గతంలో అభివర్ణించారు. సొంత అభిప్రాయం అంటూ లేకుండా తమ నాయకుడు తానా అంటే తందానా అనే వాళ్లను వెన్నెముక లేని వాళ్లు అని కాక మరేమంటాము? అధినాయకులకు విధేయులుగా ఉండటం వేరు! బానిసలుగా వ్యవహరించడం వేరు! ఒపీనియన్స్ అప్పుడప్పుడూ చేంజ్ చేస్తుంటేగానీ పొలిటీషియన్ కానేరడు అని గురజాడ అప్పారావు రచించిన 'కన్యాశుల్కం'లో గిరీశం తన శిష్యుడు వెంకటేశంతో అంటాడు.

మాట మారుస్తారు ఎందుకు? అని శిష్యుడు అడగ్గా, 'ఇన్ఫాంట్ మ్యారేజ్‌లు (బాల్య వివాహాలు) అయితేగానీ యంగ్ విడోలు ఉండరు. యంగ్ విడోస్ ఉంటేగానీ వితంతు వివాహాలు అనే సంస్కరణ తీసుకురావడానికి అవకాశం ఉండదు' అని గిరీశం సెలవిస్తాడు. రాజకీయ నాయకులు ఒపీనియన్స్ మార్చుకోవడాన్ని సమాజం కూడా ఆమోదిస్తోంది. తంటా అంతా అసలు ఒపీనియన్స్ లేని వాళ్లతోనే. వైసీపీలో ఈ బాపతు వాళ్లు ఎక్కువ మంది కనిపిస్తున్నారు. నేను మహిళలను అవమానించానని ఆ కార్యక్రమం ప్రసారమైన రెండు రోజులకు జగన్‌రెడ్డి బెంగళూరు నుంచి తీరిగ్గా వచ్చి చెప్పగానే మిడతల దండులా నాపై పడ్డారు. మాజీ మంత్రులు, శాసనసభ్యులు హైదరాబాద్‌కు వచ్చి మరీ మా కార్యాలయం వద్ద మండుటెండలో ధర్నా చేసి తమ అధినాయకుడిని సంతృప్తిపరిచారు. జోగి వంటి వాళ్లు నా దమ్ము, ధైర్యం చూడాలని ముచ్చటపడ్డారు. 'ఆంధ్రజ్యోతి' సంస్థల దాదాపు పాతికేళ్ల ప్రస్థానంలో మా దమ్ము, ధైర్యాన్ని అనేకమార్లు ప్రదర్శించే అవకాశం వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి, తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులూ తల ఎగరేసి బతికామే తప్ప తల దించుకొని బతకలేదు. మేం కయ్యానికి కాలు దువ్వం. అయితే... అవతలి వారు వ్యవహరించే తీరును బట్టి మా స్పందన ఉంటుంది.

**మహిళలపై నీచంగా మాట్లాడిన చరిత్ర..**

ఆంధ్రప్రదేశ్‌లో మహిళలంటే కనీస గౌరవం లేని వాళ్లు ఎవరైనా ఉన్నారా అంటే జగన్ అండ్ కోనే కనిపిస్తారు. వారి మాటల్లో, చేతల్లో 'మేల్ చావనిజం' కనిపిస్తూనే ఉంటుంది. వైసీపీ శ్రేణులు, ప్రధానంగా వైఎస్ రాజశేఖరరెడ్డి బతికి ఉన్నప్పుడు ఆయనను అభిమానించిన వాళ్లు ఆయన మరణం తర్వాత జగన్‌రెడ్డి అభిమానులుగా

# ముందు పురపోరు..

మొదటిపేజీ తరువాయి

అయితే ఇప్పటికే సీఎం చంద్రబాబు స్థానిక ఎన్నికలపై ఓ హింట్ ఇచ్చారు. ఆరు నెలల్లోపు లోకల్ పోల్స్ నిర్వహిస్తామని..రెడీగా ఉండాలని..మంత్రులు, కూటమి క్యాడర్‌కు ఇండికేషన్ ఇచ్చారు. ఇంతలోనే ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పదవీకాలం ముగిసింది. కొత్త ఎన్నికల కమిషనర్‌ను నియమించేందుకు కసరత్తు చేస్తోంది కూటమి సర్కార్. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికలపై మరోసారి ఆసక్తికర చర్చ మొదలైంది.

స్థానిక ఎన్నికలకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఏపీలో రెండేళ్ల క్రితం సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీని చిత్తు చేసి మరీ 95 శాతం స్ట్రైక్ రేటుతో బంపర్ సక్సెస్ కొట్టిన టీడీపీ, కూటమికి..ఈ మధ్యకాలంలో ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు ఏ రకమైన అవకాశం రాలేదు. అయితే ఇప్పుడు అటువంటి సందర్భం రాబోతోందని అంటున్నారు. ఏపీలో లోకల్ బాడీలకు ఎన్నికలు పెట్టేందుకు సర్కార్ రెడీ అవుతోంది.

**మున్సిపల్ జోరుతో పరిషత్, పల్లె పోరు పెట్టే యోచన..**

మార్చిలోనే మున్సిపాలిటీలు అలాగే కార్పొరేషన్ల పదవీ కాలం పూర్తి అయిపోయింది. ఏప్రిల్ 2నే గ్రామ పంచాయతీల పదవీ కాలం కంప్లీట్ అయింది. జూన్‌లో జిల్లా మండల పరిషత్తుల పదవీకాలం కూడా ముగియనుంది. దాంతో ఎన్నికలు నిర్వహించేందుకు కూటమి ఒక పక్కా ప్లాన్‌తో వెళ్తోంది. ముందుగా పట్టణాలలోనే జనం పల్స్ తెలుసుకోబోతోందట. మొదటి నుంచి టీడీపీకి అర్బన్ ఏరియాలో మంచి పట్టు ఉంది. వైసీపీ పుట్టిన నాటి నుంచి రూరల్ బేస్‌లోనే బలం పెంచుకుంటూ వస్తోంది. దీంతో స్థానిక ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ విక్టరీని కొడతామని గట్టిగా చెప్పుకుంటున్న టీడీపీ కూటమి మున్సిపల్ పోరుతోనే విజయ యాత్ర స్టార్ట్ చేయాలని భావిస్తోందట.

లోకల్ బాడీ ఎలక్షన్స్‌పై ఇప్పటికే క్యాబినెట్‌లో చరించారని అంటున్నారు. మంత్రుల అభిప్రాయాలను తెలుసుకున్న సీఎం చంద్రబాబు..త్వరలోనే ఎన్నికలకు వెళ్లాలని ఒక అభిప్రాయానికి వచ్చారట. దాంతో పాటు ముందుగా పదవీకాలం పూర్తి అయింది కాబట్టి మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నుంచే ఎన్నికల నగారా మోగించాలని చూస్తున్నారట. వందకు పైగా మున్సిపాలిటీలు..దాదాపు డజన్‌కి పైగా కార్పొరేషన్లలో ముందుగా ఎన్నికలు పెట్టి..సత్తా చాటాలనేది కూటమి సర్కార్ ప్లాన్ అని చెబుతున్నారు.

**భారీ విజయాలు నమోదు చేయాలని ఆదేశం..**

ఆగస్ట్ వరకు పురపోరును కంప్లీట్ చేయాలని ప్రభుత్వం ఫిక్స్ అయిందని అంటున్నారు. అప్పటిలోగా బీసీ రిజర్వేషన్ల లెక్క తేల్చాలని భావిస్తున్నారట. ఇక మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయాలను నమోదు చేయాలని ఇప్పటి నుంచే జనాల్లో ఉండాలని చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ మంత్రులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎన్నికలు వస్తున్నాయి సిద్ధం అయిపోవాల్సిందేనని చంద్రబాబు చెప్పేశారు. మొత్తం మీద చూస్తే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రైక్ రేటును

# ఆర్టెమిస్-2 వెనుక 'అమిత్' మేధస్సు

మొదటిపేజీ తరువాయి

వ్యోమగాములను చంద్రుడి వైపు తీసుకెళ్లిన మహత్తర ప్రయోగం ఆర్టెమిస్-2 మిషన్ విజయవంతం కావడం వెనుక ఒక భారత సంతతి శాస్త్రవేత్త మేధస్సు కీలక పాత్ర పోషించింది. నాసాలో అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేస్తున్న అమిత్ క్షత్రియ ఈ మిషన్‌కు ప్రధాన సూత్రధారిగా నిలిచారు. అమెరికాలోని విస్కాన్సిన్‌లో జన్మించిన అమిత్ క్షత్రియ చిన్నప్పటి నుంచే అంతరిక్షంపై అపారమైన ఆసక్తి పెంచుకున్నారు. హ్యూస్టన్ నగర పరిసరాల్లో పెరిగిన ఆయన, అక్కడి జాన్సన్ స్పేస్ సెంటర్‌లో జరిగే రాకెట్ ప్రయోగాలను చూసి ప్రేరణ పొందారు.

**పలు విభాగాల్లో కీలక బాధ్యతలు**

కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి గణితశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని అమిత్ పూర్తి చేశారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో మాస్టర్స్ చేశారు. 2003లో నాసా కాంట్రాక్టు సంస్థ యునైటెడ్ స్పేస్ అలయన్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కెరీర్ ప్రారంభించారు. క్రమంగా ఎదుగుతూ రోబోటిక్స్, స్పేస్‌క్రాఫ్ట్ ఆపరేషన్స్ వంటి విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర (ఐఎస్ఎస్) నిర్మాణంలో రోబోటిక్ అసెంబ్లీ విభాగంలో ఆయన చేసిన సేవలు విశేషంగా నిలిచాయి. 2014 నుంచి 2017 వరకు స్పేస్ స్టేషన్ ఫ్లైట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అమిత్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బృందాలను సమన్వయం చేస్తూ అంతరిక్ష ప్రయోగాలను విజయవంతంగా నడిపించారు. తరువాత ఐఎస్ఎస్‌కు సంబంధించిన వాహన విభాగంలో డిప్యూటీ, యాక్టింగ్ మేనేజర్‌గా పనిచేశారు. 2021లో నాసా ప్రధాన కార్యాలయానికి బదిలీ అయిన అమిత్, ఎక్స్‌ప్లోరేషన్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్ మిషన్ డైరెక్టరేట్‌లో కీలక పాత్ర పోషించారు. మానవులను చంద్రుడికి తీసుకెళ్లే వ్యోమనౌక అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. ప్రస్తుతం నాసా అసోసియేట్ అడ్మినిస్ట్రేటర్‌గా ఆయన సంస్థలో అత్యున్నత సివిల్ సర్వెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాసా అధిపతి (అడ్మినిస్ట్రేటర్)కి సీనియర్ సలహాదారుగా కూడా పనిచేస్తున్నారు.

**మిషన్‌లో అమిత్ వ్యూహాలు కీలకం**

నాసాలోని 10 ప్రధాన కేంద్రాల డైరెక్టర్లను సమన్వయం చేయడం, సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించడం అమిత్ బాధ్యతల్లో భాగం. ముఖ్యంగా 'మూన్ టు మార్స్' ప్రోగ్రామ్‌కు నాయకత్వం వహిస్తూ చంద్రుడిపై ఆవాసం ఏర్పాటుతో పాటు, భవిష్యత్తులో అంగారక గ్రహానికి మానవ యాత్రలకు మార్గం సుగమం చేస్తున్నారు. అమిత్ క్షత్రియ ప్రతిభకు గుర్తింపుగా నాసా అనేక పురస్కారాలు ప్రదానం చేసింది. స్పేస్ స్టేషన్ 50వ యాత్రలో ఆయన చూపిన నాయకత్వ పటిమకు 'అవుట్‌స్టాండింగ్ లీడర్‌షిప్ మెడల్' లభించింది. వ్యోమగాములు అత్యంత గౌరవంగా భావించే 'సిల్వర్ స్నూపీ' అవార్డునూ ఆయన అందుకున్నారు.

# ప్రకాశం జిల్లాలో దారుణం..
## 13 ఏళ్ల కూతురిపై తండ్రి అఘాయిత్యం

మొదటిపేజీ తరువాయి

తాళ్లూరు: ప్రకాశం జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే.. కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తాళ్లూరు మండలంలోని ఓ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ తండ్రికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తెపై తండ్రి తరుచూ అఘాయిత్యానికి పాల్పడుతూ ఉన్నాడు. ఇది గమనించిన తల్లి భర్తతో గొడవపడి ఇద్దరు కుమార్తెలను తీసుకుని తన పుట్టింటికి వెళ్లిపోయింది. రెండ్రోజుల క్రితం బాలికకు కడుపునొప్పి రావడంతో బంధువులు ఒంగోలు రిమ్స్‌లో చేర్పించారు. ఆస్పత్రి నుంచి అందిన సమాచారం మేరకు తాళ్లూరు పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

# న్యాయవాది సుబ్బారావుపై గాయని మంగ్లీ ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి

ఇవ్వనందుకు దుర్భాషలాడుతూ.. మీడియాలో దుష్ప్రచారం చేస్తానని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైక్రోఫైనాన్స్ పేరుతో మంగ్లీ రూ.10 కోట్లు మోసం చేశారని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో అడ్వకేట్ సుబ్బారావు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

"న్యాయవాది సుబ్బారావు నాపై దుష్ప్రచారం చేసి, ప్రాచుర్యం పొందాలని చూస్తున్నారు. ఫైనాన్స్ మోసం కేసుతో నాకు సంబంధం లేదు. నాకు చేతినిండా పని ఉంది.. ప్రజలను మోసం చేసే పని చేయను. బాధితుల తరఫున నేను కూడా పోరాడుతా. నాకు డబ్బు ఆశ లేదు.. పాటలే నా ప్రపంచంగా జీవిస్తున్నా. కష్టపడి ఈ స్థాయికి వచ్చాను. నా మూలాలు మర్చిపోను. నా తమ్ముడిపై కూడా ఆరోపణలు మోపుతున్నారు. డబ్బు కట్టలతో ఉన్న వ్యక్తి నా తమ్ముడు కాదు" అని మంగ్లీ పేర్కొన్నారు.

# తెలంగాణలో 'దోచుకో.. దాచుకో'

మొదటిపేజీ తరువాయి

మంచిర్యాల: రాష్ట్రంలో 'దోచుకో.. దాచుకో' ప్రభుత్వం నడుస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలంతా అదే పని మీద ఉన్నారని విమర్శించారు. మంచిర్యాల జిల్లాలో పర్యటించిన ఆయన.. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన క్యాతనపల్లి పాలకవర్గ సభ్యులను సన్మానించారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినప్పటికీ.. బీఆర్ఎస్-సీపీఐ కూటమి తరఫున గెలిచి కౌన్సిలర్లు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అటకెక్కించిందని ధ్వజమెత్తారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరిట.. సింగరేణి సంపదను దోచుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి



" మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిందే. డీలిమిటేషన్‌తో పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. తెలంగాణ అసెంబ్లీలో 60 మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయి" అని బండి సంజయ్ అన్నారు. ఈ నెల 16 నుంచి 18 వరకూ జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే 'నారీశక్తి వందన్ అధినియం' బిల్లును ప్రవేశపెట్టనున్నారు. చట్టాన్ని 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలులోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నారు

# ఏ కష్టానికి కుంగిపోని 'ఆశ'..!

మొదటిపేజీ తరువాయి

దీంతో ఇక తన జీవితం ముగిసిపోయిందన్న ఆవేదనతో ఒక బాటిల్ నిద్రమాత్రలను మింగేశారు. 'కడుపులో పెరుగుతున్న బిడ్డపై బలమైన మమకారమే నన్ను మృత్యు ముఖం నుంచి వెనక్కి తెచ్చింది' అని ఆమే స్వయంగా ఓ సందర్భంలో వెల్లడించారు. 1960లో ఆమె భర్త నుంచి విడిపోయారు.

**జీవితంలోకి ఆర్.డి. బర్మన్ రాక..**

1980లో మ్యూజిక్ డైరెక్టర్ ఆర్.డి.బర్మన్‌ను ద్వితీయ వివాహం చేసుకొన్నారు. వీరిద్దరి మధ్య తొలిసారి 1966లో తీస్రీ మంజిల్ చిత్రానికి ఓ పాట రికార్డింగ్ సమయంలో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత నుంచి ఆర్.డి.బర్మన్ స్వరపర్చిన పలు పాటలు పాడింది. వారి స్నేహం ప్రేమగా మారింది. ఒక రోజు పెళ్లి చేసుకొందామని ఆమెకు బర్మన్ ప్రపోజ్ చేశారు. ఆశా కూడా అంగీకరించింది. కానీ, బర్మన్ తల్లికి మాత్రం ఈ పెళ్లి ఏమాత్రం ఇష్టంలేదు. దీంతో ఆయన కొన్నాళ్లు తల్లి మాటను మన్నించారు. కానీ, తండ్రి ఎస్.డి.బర్మన్ మరణం, తల్లి మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినడంతో.. 1980లో ఆశాను వివాహం చేసుకొన్నారు. 1994లో ఆయన చనిపోవడంతో.. అప్పట్నుంచి తన పిల్లలు, మనవడు-మనవరాలే లోకంగా గడుపుతున్నారామె.

**గాయనిగా తొలినాళ్లలో తిరస్కారాలు..**

లతా మంగేష్కర్ సోదరిగా ఆమెకు గుర్తింపు ఉన్నా.. గాయనిగా ఆమె ప్రస్థానం కూడా అంత తేలికకాదు. 1947లో ఓ ప్రముఖ స్టూడియోలో 'జాన్ పెహచాన్' చిత్రం కోసం పాట పాడేందుకు వెళ్లారు. ఆమెతోపాటు కిశోర్‌కుమార్ కూడా ఉన్నారు. వీరిని అర్ధరాత్రి వరకు కూర్చోబెట్టి.. అవకాశం ఇవ్వకుండా తిరస్కరించి పంపించారు. ఈ విషయాన్ని ఆశానే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. కానీ, నేడు ఆమె 12,000కుపై పాటలతో భారతీయ చిత్ర పరిశ్రమపై చెరగని ముద్రవేశారు.

**ఆశా చేతి వంట అద్భుతం..!**

ఆశా భోంస్లే స్వరంలోనే కాదు.. చేతిలోనూ మ్యాజిక్ ఉంది. ఆమె చేతి వంట అద్భుతంగా ఉంటుందని బాలీవుడ్‌లో టాక్. ఆశా చేత్తో చేసిన షమి కబాబ్, కడాయ్ ఘోస్ట్, కాలీ దాల్ వంటివి రిషి కపూర్‌కు చాలా ఇష్టం. ఒక వేళ తాను గాయని కాకపోతే.. కుక్ అయ్యే దానినని ఆమె ఓ సందర్భంలో పేర్కొన్నారు. ఆమె రెస్టారంట్ వ్యాపారం కూడా నిర్వహించారు. దాదాపు ఇరవై ఏళ్ల క్రితమే దుబాయ్‌లో 'ఆశాస్' అనే రెస్టారంట్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత కువైట్, అబుదాబీ, దోహా, బహ్రెయిన్‌ల్లో విస్తరించారు. వీటిని వాఫీ గ్రూప్ నిర్వహిస్తుండగా.. వీటిల్లో ఆమెకు కొంత వాటా ఉంది. ఇక్కడి చెఫ్‌లకు ఆమె స్వయంగా ఆరు నెలలు శిక్షణ కూడా ఇచ్చారు. 90 ఏళ్లు నిండినా.. తన పిల్లలు, మనవళ్ళు, మనవరాళ్లకు వండిపెట్టేవారు.

# బెంగాలీలను మైనారిటీలు కానివ్వం: మోదీ

మొదటిపేజీ తరువాయి

జంగీపుర్, కట్వా: సొంత రాష్ట్రంలో బెంగాలీలు మైనారిటీలుగా మారే పరిస్థితి రానివ్వబోమని, అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న బుజ్జగింపు రాజకీయాలకు శాశ్వతంగా తెరదించుతామని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. దేశ భద్రతే తమకు ముఖ్యమని, 'ఉమ్మడి పౌరస్మృతి' (యూసీసీ)ని అమలు చేస్తామని చెప్పారు. అక్రమ చొరబాటుదారులంతా మూటాముల్లె సర్దుకుని వెళ్లిపోవాల్సిందేనని స్పష్టంచేశారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్శిదాబాద్ జిల్లా జంగీపుర్, తూర్పు బర్ధ్వాన్ జిల్లా కట్వాలలో శనివారం ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసంగించారు. "ఈ ఎన్నికలు బెంగాల్ గుర్తింపును, భవితను కాపాడే పోరాటం. మీ ప్రతిఒక్క ఓటు మాకు ఆశీర్వాదం. ప్రభుత్వాన్ని మార్చడానికే కాకుండా బెంగాల్ అస్తిత్వాన్ని కాపాడేందుకు ఓటు ఉపయోగపడుతుంది"అని మోదీ చెప్పారు.

**బ్యాండేజీలతో ఓట్లు పడవు: షా**

కోల్‌కతా: పదిహేనేళ్ల పాలనలో ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పశ్చిమబెంగాల్ రాష్ట్రాన్ని విధ్వంసంవైపు నడిపించారని, ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి సానుభూతితో ఓట్లు పొందాలని చూస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఒకసారి కాలికి, మరోసారి తలకు బ్యాండేజీ కట్టుకుని సానుభూతి కోసం వెంపర్లాడారని, ఈసారి అలాంటివి ఎన్నిచేసినా ఓటర్లు మాత్రం ఆమెకు ఓటు వేయరని స్పష్టంచేశారు.

**తప్పుడు కేసులు పెట్టాలని చూశారు: మమత**

దక్షిణ కోల్‌కతాలోని భవానీపుర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయించడానికి భాజపా ప్రయత్నించిందని మమత ఆరోపించారు. ఎన్నికల సంఘం సాయంతో తప్పుడు కేసులు పెట్టాలని చూసిందని, ఆ ప్రయత్నాలను తమ పార్టీ నేతలు, ప్రజలు తిప్పికొట్టారని వెల్లడించారు.

# 'కూలి'పోతున్న బాల్యాన్ని కాపాడి..
## బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట

మొదటిపేజీ తరువాయి

పెద్ద సంఖ్యలో చిన్నారులను అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టును రైల్వే పోలీసులు రట్టు చేశారు. బిహార్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 163మంది మైనర్ బాలురను మధ్యప్రదేశ్‌లోని కట్నీ జిల్లాలో ఒక ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి రక్షించారు. ఆరు నుంచి 13 ఏళ్ల మధ్య వయసున్న ఈ పిల్లలను లాతూర్‌లో కూలీ పని కోసం బిహార్ నుంచి తరలిస్తున్నట్లు బాలల సంక్షేమ కమిటీ సమాచారం ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వెంటనే శనివారం రాత్రి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ప్రభుత్వ రైల్వే పోలీసు దళాల సాయంతో చిన్నారులను రక్షంచామన్నారు. పట్నా-పూర్ణ ఎక్స్‌ప్రెస్‌లో సరైన టికెట్లు, పత్రాలు లేకుండా 163మంది బాలురతో పాటు ప్రయాణిస్తున్న ఎనిమిది మందిని ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ దళాలు కట్నీ రైల్వే స్టేషన్‌లో అడ్డగించాయని అధికారులు పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామన్నారు. మైనర్లను కూలీ పనులు చేయించడానికి లాతూర్‌కు తీసుకువెళ్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. పిల్లలను బాలల సంరక్షణ కేంద్రానికి తరలించి.. కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు బాలల రక్షణ అధికారి మనీష్ తివారీ తెలిపారు. వారి తల్లిదండ్రులను సంప్రదించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

# 18న జులై శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల విడుదల

మొదటిపేజీ తరువాయి

తిరుమల: భక్తుల సౌకర్యార్థం 2026 జులై నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల (సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) టికెట్లకు ఎలక్ట్రానిక్ డిప్‌లో పేర్ల నమోదు ఏప్రిల్ 18న ఉదయం 10 గంటలకు తితిదే వెబ్‌సైట్‌లో ప్రారంభం కానుంది. ఈ టికెట్లకు ఈ నెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం డిప్‌లో ఎంపిక చేస్తారు. డిప్‌లో ఈ-టికెట్లు పొందిన వారు ఏప్రిల్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి.

21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. 23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24 ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in

# ఒక గొప్ప తరం వెళ్ళిపోతోంది

**- దీని విలువ తెలుసుకోక పోతే భవిష్యత్తు అంధకారమే**

మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాల రవీందర్ రెడ్డి ఏప్రిల్ 13

గొప్పగా బతికిన వారు ఒక్కొక్కరుగా మనకు శాశ్వతం గా వీడ్కోలు పలుకుతూ ఒక గొప్పతరం కనుమరుగవుతోంది.అన్నం తినే ముందు ఇతరుల ఆకలి'ని గుర్తించిన " తరం." ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం బాధ్యతల్ని ఎరిగిన " తరం.'నేను' అనకుండా 'మనం' అంటూ బతికిన "తరం."డిగ్రీలు లేకున్నా,జీవితాన్ని చదివిన "తరం"గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న " తరం." ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న " తరం." కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన " తరం." మొబైల్ ఫోన్ లు లేకున్నా, స్నేహ సంభాషణలకు లోటు లేని "తరం." ుఎ..లు లేకున్నా వినోదంగా కాలం గడిపిన " తరం." ఔూా..లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన " తరం."సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన " తరం." ాూజ..లు, కూలర్లు లేకున్నా ఆరుబయట హాయిగా నిద్రించిన " తరం." మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్ల తాగి ఆరోగ్యంగా బతికిన "తరం."పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన " తరం." రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన " తరం." ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన " తరం." ఏడు ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి - అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన " తరం."కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన " తరం." క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే, వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన "తరం."వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన " తరం." సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు, తెలుపు సినిమాలు చూసిన "తరం."ఇంటి ముంగిటిని ముగ్గులతో అలంకరించిన " తరం." పని మనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన "తరం." బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన "తరం." ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన "తరం."ఉమ్మడి కుటుంబాలుగా ఆనందంగా జీవించిన " తరం." భేదాభిప్రాయాలున్నా, అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన " తరం."వ్యాపారంలో కల్తీకి చోటివ్వని " తరం."ఇతరుల మేలు కోరుకున్న " తరం." నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన " తరం."రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన " తరం." కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన " తరం." హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని " తరం."బీపీలు, షుగర్ లను దరిచేరనీయని "తరం." లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న " తరం." కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న " తరం." ఎంత ఉన్నా ఇంకా ఇంకా



కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన "తరం."ఆడంబరాలకు దూరంగా ఉన్న " తరం. " పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన "తరం."త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన " తరం."కులమతాలకు అతీతంగా, సోదరభావంతో బతికిన "తరం."అలాంటి తరంలోని అపురూపమైన గొప్పవ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు. వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే..? అందులో ఎలాంటి అతిశయోక్తి లేదు

# " వనజీవి రామయ్య సినీ బృందానికి ఘన సన్మానం"



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రకృతి పరిరక్షకుడు, పర్యావరణ పరిపోషకుడు దరిపల్లి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ సినీ దర్శకుడు వేముగంటి దర్శకత్వంలో అర్జున పట్ల సర్పంచి లింగంపల్లి చంద్రశేఖర్ నిర్మాతగా ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించిన పద్మశ్రీ వనజీవి రామయ్య చిత్రానికి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉత్తమ చలన చిత్రాలకు అందిస్తున్న గద్దర్ అవార్డు సాధించిన సందర్భంగా, ఖమ్మం, బద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పారెస్టు అధికారులు సంయుక్తంగా చిత్రం యూనిట్ సభ్యులను ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రశంసా పత్రాలు అందించి, దరిపల్లి రామయ్య పర్యావరణ పరిరక్షణకు జీవితాంతం మొక్కలు నాటి న త్యాగనిరతిని కొనియాడారు. ఖమ్మం పారెస్టు అధికారి సిద్ధార్ధ విక్రం సింగ్, బద్రాద్రి జిల్లా అధికారి బీమ్ నాయక్ పాల్గొనగా, సన్మానం పొందిన వారిలో చిత్ర దర్శకుడు వేముగంటి, కె మరామెన్ తోట రమణ, సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, అర్జున్ పట్ల గ్రామ సర్పంచి మనజీవి రామయ్య చిత్ర నిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్, వేచరేణి గ్రామ ఆడబిడ్డ హీరోయిన్ నాగరాణి, సినీ గేయ రచయిత ఘనయాది ఆకునూరు( మాసిరెడ్డి పల్లి) తో పాటు సినీ బృంద సభ్యులు ఉన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ -13 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని మైనారిటీ విద్యాలయాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం అభినందించారు.

ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, తంగళ్ళపల్లి, వేములవాడ లోని మైనార్టీ సంక్షేమ గురుకుల విద్యాలయాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు.ద్వితీయ సంవత్సరం బీపీసీ విభాగంలో ఎం.నందిని 1000 మార్కులకు గాను 977 మార్కులు, సుబియ తబస్సుం 969 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో బుష్రా కౌసర్ 1000 మార్కులకు గాను 985 మార్కులు కే.నమిత 979 మార్కులు సాధించి తమ ప్రతిభ చూపారు. అలాగే ప్రథమ





సంవత్సరం ఎంఎల్ టీ విభాగంలో 500 మార్కులకు గాను సీహెచ్.మనోజ్, కే.నిరంజన్ 488 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకును సాధించారు. బి.సుకుమార్ 481 మార్కులు సాధించారు. ఎల్ ఎం అండ్ డీటీ విభాగంలో 500 మార్కులకు గాను ఎస్ ప్రణయ్ 491 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును సాధించారు ఇ.రాహుల్ 490 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకును సాధించారు. డీ రామ్ చరణ్ 488 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకును సాధించారు అలాగే ద్వితీయ సంవత్సరం ఎం ఎల్ టీ విభాగంలో 1000 మార్కులకు యు.హేమంత్ గాను 982 మార్కులు, ఎండీ శాదుల్ 973 మార్కులు ఎల్ మునీందర్ 967 మార్కులు సాధించారు. ఎల్ ఎం అండ్ డీటీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్.కే ఆదిల్ 977 మార్కులు, జే అభిషేక్ 959 మార్కులు, పీ రాజు 924 మార్కులు సాధించి ప్రతిభ చూపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని ఎం.ఎ.భారతి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉరుస ఫాతిమా, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాలపల్లె లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాలపల్లె గ్రామంలో సిసి రోడ్లపనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్ బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా పొన్నాలపల్లి గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల కేటాయించగా పనులు పూర్తి చేసుకొని ప్రారంభించి సర్పంచ్ పొన్నాల మహేష్ గారు మాట్లాడుతూ సంజయ్ అన్న గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ పొన్నాల పల్లె గ్రామ అభివృద్ధి నిధులు కేటాయించుటకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గారికి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న సంజయ్ కుమార్ అన్న గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు భవిష్య వాణి సుజాత బిక్షపతి ప్రొఫెసర్ కనకరాజు నాయకులు దేవరాజు దేవేందర్ యాదవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

**- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 33 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం



అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు

# నిలిచిపోయిన నిర్మాణం డా. బి .ఆర్ అంబేద్కర్ భవనం



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 13 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియం భవనం మొదటి దశలోనే నిలిచిపోవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.భవనం ఎదురుగా కస్తూర్బా బాలికల పాఠశాల, పక్కనే ప్రభుత్వ ఇంటర్ పాఠశాల, గురుకుల పాఠశాలలు మరియు ఈ భవనం ఎడమ పక్కన సమ్మక్క సారక్క దేవాలయం. ఉన్నాయి ఈ ప్రాంతంలో విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయి. ఈ భవనం పూర్తికాకపోవడంతో స్థానికులు మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు భవనం నిర్మాణం ప్రారంభించి ఐదు సంవత్సరాలు కావస్తున్న నిర్మాణం పూర్తి కాలేదు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా, అధికారుల పర్యవేక్షణ లోపమా అన్న సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, స్థానిక నాయకులు ప్రభుత్వ సహాయం తీసుకుని. పాలకులు మరియు మేధావులుఈ ఆడిటోరియం. పనులను వెంటనే పునఃప్రారంభించి త్వరగా పూర్తి చేసి ఈ జ్ఞాన బాండగారాన్ని. విద్యార్థులకు మేధావులకు.ప్రజలకు చిరు కానుకగా. ఇవ్వాలని మండల స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ప్రజావాణికి 270 దరఖాస్తుల రాక**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ ఏప్రిల్ 13 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 270 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ప్రణాళిక అధికారి, సీ,డీ,ఈ సెక్షన్, తహసీల్ ఆఫీస్ రుద్రంగి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్ల,



అటవీ శాఖ, జిల్లా ఎక్సైజ్ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ, ఆర్ అండ్ బీ, జీజీహెచ్ సిరిసిల్ల, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి, జిల్లా పశు సంవర్ధక అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, డీపీఆర్ఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార అధికారికి ఒకటి చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, నీటి పారుదల శాఖ, జిల్లా వైద్యాధికారి, తహసీల్ ఆఫీస్ చందుర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 2 చొప్పున, జిల్లా విద్యాధికారి, తహసీల్ ఆఫీస్ వేములవాడ, బోయినపల్లికి 3 చొప్పున, ఉపాధి కల్పన అధికారి, తహసీల్ ఆఫీస్ గంభీరావుపేట, ఆర్డీఓ వేములవాడకు 4 చొప్పున, విద్యుత్ శాఖ, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ కు 5 చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, తహసీల్ ఆఫీస్ వేములవాడ రూరల్, కోనరావుపేట, ఆర్డీఓ సిరిసిల్లకు 6 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు -7 చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారికి 13, గృహ నిర్మాణ శాఖకు 68, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 73 వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు!

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ 13 హైదరాబాద్



బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపించారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ఆరోపణలకు కేసీఆర్,పూర్తి బాధ్యత వహించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు వ్యవహారం చిలికి చిలికి గాలివానలా మారుతోంది. తనపై నిరాధారమైన అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారంటూ బీఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు మంత్రి సీతక్క సోమవారం లీగల్ నోటీసులు పంపారు. అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ ద్వారా రిజిస్టర్ పోస్టులో ఈ నోటీసులను పంపించారు. అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల మొత్తం టెండర్ విలువ కేవలం రూ. 44 కోట్లు మాత్రమేనని, కానీ అందులో రూ. 30 కోట్ల అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం హాస్యాస్పదమని మంత్రి పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను 'తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమి టెడ్' నిర్వహించిందని, టెండర్ ఇవాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారమే కాంట్రాక్ట్ ఇచ్చారని స్పష్టం చేశారు. ఇందులో తనకు ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేదని తేల్చి చెప్ప

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగాప్రతిజ్ఞ

**- ఎస్సై అనిల్ కుమార్**

మేకార్తి దినపత్రికఏప్రిల్ 13 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో లోని మేజర్ గ్రామపంచాయతీలోప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజులభాగంగా సోమవారం గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ రోడ్డు భద్రత వారోత్సవాలు గురించి ప్రతిజ్ఞ చేయించారు ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రభుత్వం మరియు వివిధ స్వచ్ఛంద సంస్థలు రహదారి భద్రత వారోత్సవాలు భాగంగానిబంధనలను పాటించాలని వాహనదారుడు హెల్మెట్ సీట్ బెల్టు వాడకం మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు మైనర్లకు బైకులు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యుడు మల్లు గారి నర్సాగౌడ్ మరియు వార్డు సభ్యులు ప్రశాంత్ ఎగదండి స్వామి గ్యార దేవరాజ్ ఎగదండి అర్జున్నేతి కుంట వరలక్ష్మి అక్క పెల్లి లతా అక్క పెల్లి బాలయ్య పిట్ల శ్రీమతి మల్యాల రాజవీర్ గౌరీ శంకర్ బంగ్లా రాజుగౌడ్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# తెర్లుమద్ది గ్రామంలో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 13 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎన్ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమం ఈ నెల 4వ తేదీన తెర్లుమద్ది గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ అంజిరెడ్డి, ఆపరేషన్ ఎస్ఈ భిక్షపతి, డీఈ అశోక్, ఏఈ విష్ణు తేజ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న లో వోల్టేజ్ సమస్యపై సర్పంచ్ బైతిదుర్గమ్మ, అధికారులకు వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. కురుమవాడలో ఒక సింగిల్ ఫేజ్ డి టీ ఆర్,పల్లె దవాఖాన సమీపంలో ఒక డీటీర్ , హనుమాన్ గుడి వద్ద మరో డీటీర్ ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎన్ పీడీసీఎల్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఈ విష్ణు తేజతో పాటు లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్ , లైన్మెన్ రాంబాబు , హెల్పర్ వెంగల్ రెడ్డి, దేవేందర్ చారి పాల్గొన్నారు. అలాగే గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య-స్వామి, మామిండ్ల కనకవ్వ-శ్రీనివాస్ రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చుంచనకోట గ్రామంలో గ్రామ సభ.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చుంచనకోటగ్రామపంచాయతీ వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన, ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య, పంచాయతీ కార్యదర్శి రాజు మరియు వార్డు సభ్యుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఇట్టి గ్రామ సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్సై అపూర్వ రెడ్డి పాల్గొని గ్రామస్థాయి రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది .మరియు రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామసభను విజయవంతం చేయడం జరిగింది.

# భద్రంగా సామాజిక బాధ్యతగా రోడ్డుపై వెళ్లాలి

**- వాహనదారులు, ప్రజల భద్రతకు అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు అమలు**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ లో అరైవ్.. అలైవ్ కార్యక్రమం**
**- గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు**
**- భద్రత ప్రతిజ్ఞ, బ్లాక్ స్పాట్స్, ప్రమాదకర రహదారుల గుర్తింపు**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 13 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు భద్రంగా.. సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు పోలీసుల ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో సోమవారం లిఅరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.

ముందుగా అరైవ్.. అలైవ్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి వీడియో సందేశం వినిపించారు. రోడ్డు ప్రమాదాలతో ఓ కుటుంబం పడుతున్న ఇబ్బందుల ఆధారంగా రూపొందించిన సందేశం వీడియో ఆలోచింపజేసింది. గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి.. గ్రామస్తులతో అరైవ్.. అలైవ్ పై ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలి లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి సందేశం ప్రకారం యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు, రెసిడెన్షియల్ విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించామని, అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి వెళ్లింది మొదలు ఇంటికి వచ్చే వరకూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపు నిచ్చారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు



ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇటీవల డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించామని తెలిపారు. యువత, విద్యార్థులు ఆటలు ఆడాలని.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే సీఎం కప్ పేరిట 40 విభాగాల్లో పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 300 కోట్ల జీరో టికెట్లపై ప్రయాణం చేసి.. రూ. 10వేల కోట్లు ఆదా చేశారని తెలిపారు. రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రూ. 2 లక్షల లోపు రుణ మాఫీ చేశామని గుర్తు చేశారు. ఇండ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, వేములవాడ నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లో భాగంగా వివిధ నీటి పారుదల ప్రాజెక్ట్ ల పనులు కొనసాగుతున్నాయని, మల్కపేట ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని, నూతన కుటుంబ సభ్యుల పేర్లు నమోదు అవుతున్నాయని వెల్లడించారు. రేషన్ కార్డ్ లు ఉన్న అందరికీ సన్న బియ్యం ఇస్తున్నామని, రాష్ట్రంలో 86 శాతం మందికి పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రంలో మొదటి స్థానం..రాష్ట్రంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు ఉండదని.. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు ఉండదని పేర...

# జనగామ జిల్లాలో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**' పోస్టర్ ఆవిష్కరణ మరియు అంబులెన్స్ ప్రారంభోత్సవం.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ '99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, జనగామ జిల్లా కలెక్టరేట్‌లో కీలక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లా రవాణా అధికారి (ఋూ) జి.వి.ఎస్. గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ ఝ , డీసీపీ రాజా మహేందర్ నాయక్ మరియు తెలంగాణ రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు చిలువేరు అభి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై చీనాూ× ప్రజా సేవ అంబులెన్సును రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి పథకం పేద,




మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా అందాలని, ప్రజల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టత్వంగా చేపట్టింది కాబ్బటి జిల్లాలో ఉన్న అందరూ అధికారులు ప్రభుత్వ ఎంత్రాంగం కచ్చితంగా ఈ కార్యక్రమంలో సగ్యస్వాములై కార్యక్రమంని విజయంతం చేయాలి అని సూచించారు.ఈ సందర్భంగా చిలువేరు అభి గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలను ప్రజలకు అందించడంలో కలెక్టర్ అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు. కలెక్టర్ ఎంతో నిస్వార్థంగా, అంకితభావంతో ప్రజా సేవకు అంకితమయ్యారని, ఆయన పనితీరు జిల్లాకు ఆదర్శప్రాయమని ప్రశంసించారు.?ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జిల్లా యంత్రాంగానికి అందరూ అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ాూవీఎ×హ శ్వేతా మరియు మహేష్ గౌడ్ , జ× సత్యనారాయణ రెడ్డి ,చీనాూ× మరియి చీఎ అధికారులు సబంధింత వెక్తులు, అంబులెన్సు వర్కర్లు , లారీ యూనియన్, టాక్టర్ యూనియన్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# చేర్యాల నియోజకవర్గ ఏర్పాటుకు ఐక్యంగా ఉద్యమిద్దాం.

**- నియోజకవర్గ సన్నాహక సమావేశంలో వక్తల పిలుపు.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల నియోజకవర్గ ఏర్పాటుకు ఐక్యంగా ఉద్యమిద్దామని చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ కన్వీనర్ కాటం సంజీవయ్య అన్నారు. సోమవారం చేర్యాల పట్టణంలోని పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన సన్నాహక ఈసమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 261 నియోజకవర్గంగా ఉండి ఈ ప్రాంతం నుంచి అనేక మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, కేంద్ర మంత్రి, ఎంపీలు, జడ్పీ చైర్మన్ లుగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఎంతో చరిత్ర కలిగిన చేర్యాల దురదృష్టవశాత్తు 2009లో నియోజకవర్గాన్ని కోల్పోవడం బాధాకరమన్నారు. ఓ వెలుగు వెలిగిన ప్రాంతం పోరాటాలకు పురిటి గడ్డగా పేరుగాంచిన చేర్యాలకు పూర్వ వైభవం రావాలంటే తిరిగి నియోజకవర్గాన్ని సాధించుకోవాలని, అందుకోసం గ్రామ, మండల కమిటీలు నిర్మాణం చేసుకొని కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేసి, ఉద్యమాలు నిర్వహించాలని ఇవ్వాలని తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు మేధావులు నియోజకవర్గ సాధనకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నియోజక పునరుద్ధరణ కమిటీ నాయకులు బొమ్మగోని అంజయ్య, పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, ఒగ్గు రాజు, దాసరి కళావతి, మల్లిగారి యాదగిరి, బుట్టి భిక్షపతి, కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి,న్యాయవాది భూమిగారి మనోహర్,దాసరి శ్రీకాంత్, ఆడెపు నరేందర్, గద్దల మహేందర్, పాకాల ఇసాక్, వంగ జయప్రద, ముస్త్యాల తేజ, తోళ్ల రాజేశ్వరి, అందె నాని బాబు, ఈరి భూమయ్య, కరెడ్ల రఘుపతి రెడ్డి, శ్రీరాం మల్లేశం, పోలోజు వెంకటాద్రి, ఇమ్మడి రాంరెడ్డి, పుట్ట యాదయ్య, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్



మోహన్, బోయిని శ్రీనివాస్, చెరుకు రమణా రెడ్డి, అంబటి అంజయ్య గౌడ్, సుంకోజు రజిత, గుస్క రాందాస్, గూడెపు సంతోష, పాము బాలనర్సయ్య, నంగి కనకయ్య,సుద్దాల లక్ష్మణ్, మరేళ్ల భాస్కర్ రెడ్డి, బండకింది నవిత, ఉట్లపల్లి వినోద, మల్లిగారి అనిత, రేకులపల్లి రాజేశ్వరి, పాము లింగం, పచ్చిమడ్ల వెంకటయ్య, సొంటే కిరణ్, అరుట్ల వినిత్, బింగి పోషయ్య, పర్ష మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# డీ లిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం: సీఎం రేవంత్ రెడ్డి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మహిళా రిజర్వేషన్ బిల్లు కు ప్రతి ఒక్కరూ మద్దతు ఇస్తారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.లోకసభ సీట్ల పెంపు విషయంలో భిన్న భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. మహిళా రిజర్వేషన్లకు అందరూ మద్దతు ఇస్తా రని,కానీ దాని ముసుగు లో లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.కేవలం జనాభా ప్రాతిపది కన లోక్‌సభ సీట్లు పెంచా లని చూడటం దక్షిణాది రాష్ట్రాలకు మరియు చిన్న రాష్ట్రాలకు తీరని అన్యాయం చేస్తుందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.ఇది భవి ష్యత్తు లో దేశ సమాఖ్య స్ఫూర్తిని బలహీనపరుస్తుందని హెచ్చరించారు.మహిళా రిజర్వేషన్లు మరియు లోక్‌సభ సీట్ల పెంపు అనేవి పూర్తిగా భిన్నమైన అంశాలని దేశ ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు.అసెంబ్లీ స్థానాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తే దేశం మొత్తం హర్షిస్తుందని ఆయన సూచించారు.

# ఈ నెల 16 న మండల, మున్సిపల్ స్థాయిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభల నిర్వహణ : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

– సభలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

– ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన కలెక్టర్



మేకార్తి దినపత్రిక ,ఏప్రిల్ -13 ఏప్రిల్ సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 16 వ తేదీన అన్ని మండల, మున్సిపల్ స్థాయిలో సభలు నిర్వహించడం జరుగుతుందని, సభలను విజయవంతం చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సభల నిర్వహణ, చేయాల్సిన ఏర్పాట్లపై సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి మండల ప్రత్యేకాధికారులతో కలిసి అన్ని మండలాల ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు అర్థమయ్యే రీతిలో సభల ద్వారా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు అందరూ సభలో ఖచ్చితంగా పాల్గొనాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనేలా ఆహ్వానం పంపించాలని ఆదేశించారు. కార్యక్రమాన్ని రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ప్రజాపాలనలో భాగంగా వివిధ శాఖల ద్వారా సాధించిన ప్రగతిని ప్రజలకు సులభమైన భాషలో వివరించాలని తెలిపారు. ప్రతి మండలం, మున్సిపాలిటీల్లో పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించాలని, అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల నుంచి ప్రజలు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు సభలో పాల్గొనేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.మండల స్థాయి కార్యక్రమం కావడంతో ముందుగానే సభ ప్రాంగణాన్ని గుర్తించి, టెంట్, కుర్చీలు, స్టేజ్, ఫ్లెక్సీలు, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మండల వారీగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సంఖ్య, సాధించిన ప్రగతిపై వివరాలను సిద్ధం చేసి సభలో చదవాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనం తదితర శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసి, ముఖ్యంగా ఆయిల్ పామ్ పై ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, అంగన్‌వాడీ సిబ్బందికి, దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లు తదితర ఉపకరణాల పంపిణీకి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేపట్టాలని పేర్కొన్నారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు.షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటిస్తూ ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మండల ప్రత్యేక అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, డీఆర్డీఓ గీత, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మైనింగ్ శాఖ అధికారి క్రాంతి కుమార్, ఆయా మండలాలు, మున్సిపాలిటీల నుంచి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు భూమి పూజ గృహప్రవేశం కార్యక్రమం

– మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 13 ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బాకుర్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మరియు నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొని అనంతరం ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్ ,ఎంపీడీవో సత్తయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దోమ్మటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ గౌస్ ఏఎంసి వైస్ చైర్మన్ రామ్ రెడ్డి , ఏఎంసీ డైరెక్టర్లు, గ్రామ ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట 33/11 కె.వి సబ్ స్టేషన్ ని తనిఖీ చేసిన ( టీజీఎన్ పి డి సి ఎల్) సిఎండి

మేకార్తి దినపత్రికఏప్రిల్ 13 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని 33 / 11 సబ్ స్టేషన్ నీ టీజీఎన్ పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తనిఖీ చేశారు వారు మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో నాణ్యతమైన కరెంటు అందించడంలో ముందుంటామని ఆయన అన్నారు వారి వెంట ఎస్ ఈ బిక్షపతి డి ఈ అంజయ్య ఏ డి ఈ శ్రీనివాస్ ఏ ఈ ఆనంద్ కుమార్ మరియుసిబ్బంది పాల్గొన్నారు

# ఖుర్దు లింగంపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఖుర్దులింగంపల్లి గ్రామంలోసోమవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన చల్ల నర్సయ్య పద్మ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను ప్రభుత్వం ద్వారా అందించి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి శు భాకాంక్షలు హమీద్ గారు తెలిపారు,ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కూడు గూడు నీడ కల్పించాలని ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని ఈరోజు ఇల్లు లేని నిరుపేదలందరూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని తెలంగాణ రాష్ట్రంలో అనేక గృహప్రవేశాలు కన్నుల పండుగగా ఆనందంతో నిరుపేదలు హర్షిస్తా ఉన్నారు అని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం నాడు శ్రీమతి ఇందిరాగాంధీ గరీబ్ హటావో నినాదంతో అనేక ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించినరు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటుందన్నారు, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి సారాధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరు గూడు లేకుండా ఉండకూడదు అని ప్రతి గ్రామం లోని అర్హులను గుర్తించి ఇందిరమ్మ గృహ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించి ఆదుకుంటుంది అని హమీద్ ధీమా వ్యక్తం చేశారు, ఈ పథకం నేటితో ముగియకుండా నిరంతరంగా ఈ పథకం ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి పొందే అవకాశం ఉంటుంది అని ఆయన అన్నారు,ఈ సందర్భంగా లబ్ధి పొందిన వారు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ గారికి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హమీద్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేషాల వెంకటి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరపు శంకర్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ మరియు గ్రామ వార్డు సభ్యులు పెద్దలు తదీతరులు పాల్గొన్నారు,

# కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

– ఎంపీడీవో రాజేందర్ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్




మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రజా పాలన భాగంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ముఖ్యఅతిథులుగాఎంపీడీవో రాజేందర్ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేడ భాస్కర్ మండల బీసీ అధ్యక్షులు గుర్రం రాజా గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి అజాం జిల్లా వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి దమ్మ శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎలుక రాజు పెద్దూర్ గణేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ఏదుల్ కుక్కునూరు రాజనర్సు గ్రామ సెక్రెటరీ సాయి మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొని ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించడం జరిగింది

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐ క్యుఏసి - ఎఫ్ డి పి వెబినర్

– ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 గంభీరావుపేట మండల రిపోర్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వివిజయలక్ష్మి అధ్యక్షతన ఐక్యుఎసి ఆధ్వర్యంలో వెబినార్ ఎఫ్ డి పి (ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం) ఎన్హాన్సింగ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ స్కిల్స్ యూజింగ్ ఏఐ" అనే అంశం పైన ఐపిఈ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్) హైదరాబాద్ తో కుదుర్చుకున్న కొలబరేషన్ లో భాగంగా ఈరోజు ఐపిఈ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసమూర్తి మరియు రామకృష్ణ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ ముఖ్య వక్తగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు టీచింగ్ నైపుణ్యాలను ఎలా సులభతరంగాబోధించవచ్చునని రకరకాల ఉదాహరణలతో సుమారు 100 మంది పైన ఆన్లైన్లో హాజరైన వారికి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఏ ఐ అనేది మన నిత్యజీవితంలో అత్యంత శక్తివంతమైనదనీ, అభివృద్ధి పథాన పయనించవచ్చుననీ, అభివర్ణిస్తూ రాబోవు కాలాన్ని శాసించే విధంగా పోటీ ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ లోకమంతా ఏఐ పైన అవగాహన కలిగి ఉండాలని ఆశించారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతమయ్యేలా కృషి చేసినందుకు డాక్టర్ వై. ఆంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డఐక్యూఏసి కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి గారికి ముఖ్య వ్యక్తులకు ఐపిఈ మేనేజ్మెంట్ కి ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్. ప్రభాకర్ వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు వి. వాణి, పి. ధర్మపురి, ఎ. మనోహర్, శ్రీనివాస్, భిక్ష్మయ్య, మరియు తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిని సీజ్ చేయాలి.

– ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.ఏప్రిల్ 13.



కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ ఆసుపత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలోకి రోగులు రోగులుగా వెళ్లి మిగతాజీవులై వస్తున్నటువంటి ఘటనలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని అదే విధంగా ప్రతి నెలలో వరుసగా ఇద్దరు లేక ముగ్గురు చనిపోతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కనీసం పట్టించుకున్న దాఖాలలు లేవన్నారు. తనిఖీలు నిర్వహించల్సినటువంటి డిఎంహెచ్ వో కార్పోరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడి తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపించారు.మేడికవర్ ఆస్పత్రిలో అనుకోకుండా ఎదైన ఫైర్ యాక్సిడెంట్ జరిగిన రోగులు కనీసం బయటకు పరుగేత్త టానికి సైతం వీలు లేకుండా ఆస్పత్రి బిల్డింగ్ నిర్మాణం చేపట్టినారని అదేవిధంగా ఆసుపత్రికి సరైన పార్కింగ్ సౌకర్యం కూడా లేదన్నారు ఆస్పత్రులకు వచ్చిన రోగులకు వైద్యం చేసే వైద్యులే నిర్లక్ష్యంగా వైద్యం బిపి, షుగర్ కంట్రోలు లేదని లేక వైద్యం చేసే క్రమంలో హార్ట్ స్ట్రోక్ వచ్చిందంటు పిట్ట కథలు చేప్తున్నారని అన్నారు. గతంలో మెడికవర్ ఆస్పత్రిలో జరిగిన మరణాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచాల మురళి, రఘు ,చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన దూలిమిట్ట ఆణిముత్యం.

– రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన గూడ పూర్వీ.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో సిద్దిపేట జిల్లా దూలిమిట్ట మండలానికి చెందిన కుమారి గూడ పూర్వీ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలోనే గర్వించదగ్గ విజయాన్ని అందుకున్నారు.శోభారాణి మరియు మహిపాల్ రెడ్డి దంపతుల కుమార్తె అయిన పూర్వీ, మొత్తం 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకు కైవసం చేసుకున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు తలుచుకుంటే జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని పూర్వీ తన కృషితో నిరూపించారు.ఈ సందర్భంగా పూర్వీ మాట్లాడుతూ.. తన విజయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల బోధన ఎంతో కీలకమని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నదే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించి జిల్లాకు మరియు తమ దూలిమిట్ట ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన కుమారి పూర్వీని ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు మరియు స్థానిక నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

# వివాహ వేడుకల్లో హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూతురు,అల్లుడికి వివాహ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు ఈ నెల 2 న జరిగిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కూతురు వివాహ వేడుకకు మంత్రి శ్రీధర్ బాబు కేరళ ఎన్నికల ప్రచారంలో ఉన్నందున హాజరు కాలేకపోయారు. కరీంనగర్ భాగ్యనగర్ లోని నరేందర్ రెడ్డి నివాసంలో మంత్రి శ్రీధర్ బాబు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐదు గ్రామాల సమక్షంలో 21న హిందూ సమ్మేళనం

మేకార్తి దినపత్రిక



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 21న మంగళవారం పెద్ద పాపయ్యపల్లె ఉపమండల కేంద్రంలో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. పెద్ద పాపయ్యపల్లె, చిన్న పాపయ్యపల్లె, ఉప్పల్ నర్సింగాపూర్, దమ్మకపేట, కాట్రపల్లి గ్రామాల ఆధ్వర్యంలో కేసీ క్యాంప్‌ను శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సమ్మేళనానికి సంబంధించి గోడపత్రికను ఆదివారం ఆవిష్కరించారు. గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు గూడూరి మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శులు సర్వోత్తమ్ రెడ్డి, చైతన్య రెడ్డి, ఉపాధ్యక్షుడు కిషన్, ఏబీవీపీ కరీంనగర్ విభాగ సంఘటన మంత్రి రామకృష్ణ, బీజేవైఎం నాయకులు నరెడ్ల ప్రవీణ్, గోస్కుల అజయ్, శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా జై భీమ్ అంబేద్కర్ పాట ఆవిష్కరణ.

కలెక్టర్ ను శాలువాతో సన్మానించిన బహుజన గాయకుడు మీసాల రామన్న.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

డా: బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జై భీమ్ అంబేద్కర్ పాటను, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగిందని, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత, బహుజన గాయకుడు మీసాల రామన్న తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్ జయంతి సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా పాటను ఆవిష్కరించడం, వారిని శాలువతో ఘనంగా సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గంధం నాగరాజు, రచన చీర్ల నాగేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆణిముత్యాలు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 50 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ జ్యోతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలకు చెందిన ధ్రీజ విద్యార్థినిలు ఖ బాలలక్ష్మి 1000 మార్కులకు గాను 997 మార్కులు (97.7%) మరియు మహబూబ్ 995 మార్కులు( 95.5%) సాధించి ద్వితీయ సంవత్సర విద్యార్థులలో టాపర్లుగా నిలిచారని అదేవిధంగా మొదటి సంవత్సర విద్యార్థులు వీూజ గ్రూప్ కు చెందిన సాయి చరణ్ 470 మార్కులకు గాను 432, జజుజ గ్రూపు కు చెందిన దీ అఖిల 500 మార్కులకు గాను 452 మార్కులు, ఒకేషనల్ వీజు గ్రూపుకు చెందిన వంకాయల వంశీ 500 మార్కులకు గాను 450 మార్కులు సాధించి ప్రథమ సంవత్సర టాపర్లుగా నిలిచారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ , అధ్యాపకులను మరియు విద్యార్థులను అభినందించారు అదేవిధంగా కళాశాల అధ్యాపక బృందం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరినీ అభినందించారు.

# కామ్రేడ్ నూర్జహాన్ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు..

– సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

మేకార్తి దినపత్రిక

సిఐటియు నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నూర్జహాన్ (43) అనారోగ్యంతో నిజామాబాద్ పట్టణంలోని వెల్నెస్ హాస్పిటల్లో నిన్నటి రోజు (తేది: 11-04-2026)న సాయంత్రం 4-20 ని.లకు ఊపిరితిత్తుల సమస్య, గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం తన స్వస్థలం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కార్యక్రమశీ నిర్వహించడం జరిగింది. నూర్జహాన్ మరణం కార్మిక, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు. నూర్జహాన్ మృతి పట్ల సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ జరిగిన అంతిమ యాత్ర కార్యక్రమంలో భాగంగా పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సిఐటి యొక్క కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ. నూర్జహాన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకురాలు,



జిల్లాలో బీడీ కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయితీ, మున్సిపల్, ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథ తదితర కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలు సమరశీలంగా నడిపిన మిలిటెంట్ నాయకురాలు. అన్నిరకాల కార్మికులను ఐక్యంగా సంఘటితం చేయడంలో నూర్జహాన్ పాత్ర మరువలేనిది. ఆమె కార్మిక హక్కులు, రక్షణ కోసం అనేక ఉద్యమాలు నడిపింది. నూర్జహాన్ మరణం నిజామాబాద్ జిల్లా కార్మికవర్గానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. నిజామాబాద్ ట్రేడ్ యూనియన్, ప్రజాతంత్ర ఉద్యమాల నిర్మాణంలో కామ్రేడ్ నూర్జహాన్ ముఖ్యమైన పాత్ర నిర్వహించారని అన్నారు.నూర్జహాన్ చిన్ననాటి నుండే వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆకర్షితురాలై అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. తన 8 నెలల పసిబిడ్డతో వరంగల్ సెంట్రల్ జైలులో 18 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపింది. పేదలకు ఇళ్ళు, ఇండ్ల స్థలాలు కావాలని చేసిన భూ పోరాటంలో కూడా పోలీసుల కేసులు, నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా అలుపెరగని పోరాటం చేసింది. కడదాకా తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు పాటు పడింది. కార్మికవర్గానికి, ప్రజా ఉద్యమాలకు ఆమె లేని లోటు తీరనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు మోతి రామ్ నాయక్ అరుణ్ రేణుక బాలమణి దొడ్లమోహన్ రవీందర్ దశరథ్ మంద శ్రీనివాస్ కర్రల సత్యం మహాదేవి గౌరీ పల్లవి మంగాదేవి రాజు కమ్మరి సాయిలు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థినుల ప్రభంజనం

– హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపల్ టి సంగీత సిబ్బంది

మేకార్తి దినపత్రిక

అశ్వారావుపేట, : ఇంటర్మీడియట్ ఫలితాల్లో అశ్వారావుపేటలోని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు రికార్డు స్థాయి మార్కులతో సంచలనం సృష్టించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలను సాధించి, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో తమ ప్రతిభను చాటుకున్నారు.రాష్ట్ర స్థాయిలో మెరిసిన ఆణిముత్యాలు ఈ ఫలితాల్లో కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు: ఎస్. ఉష బైపిసి ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకును కైవసం చేసుకుంది. ఆర్. అపర్ణ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 6వ ర్యాంకును దక్కించుకుంది.విభాగాల వారీగా టాపర్లు ద్వితీయ మరియు ప్రథమ సంవత్సరం విద్యార్థినులు పోటాపోటీగా మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో అపర్ణ (991) ప్రథమ స్థానంలో నిలవగా, వి. శ్రావ్య (983) ద్వితీయ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం బైపిసి లో ఉష (992) ప్రథమ స్థానంలో నిలవగా, పి. వాణి (985) ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎం. సంజన (461/470) ప్రథమ, ఆర్. నవ్య (458/470) ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో ఎం. వర్షిత (436/440) ప్రథమ, బి. షైమని (420/440) ద్వితీయ స్థానంలో నిలిచారు.మెరుగైన ఉత్తీర్ణత శాతం మొత్తం ఫలితాలను విశ్లేషిస్తే, ద్వితీయ సంవత్సరంలో 92 శాతం, ప్రథమ సంవత్సరంలో 82 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 18 మంది విద్యార్థినులు 900 పైచిలుకు మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో 21 మంది విద్యార్థులు 400 పైచిలుకు మార్కులు సాధించడం విశేషం.అభినందనల



జల్లు విద్యార్థినుల అద్భుత ప్రతిభపై పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల విజయానికి నిరంతరం కృషి చేసిన ప్రిన్సిపాల్ టి. సంగీత ను, అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి.

# ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులతో క్షత్రియ విద్యార్థుల ప్రభంజనం..




మేకార్తి దినపత్రిక

ఆర్మూర్లో నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులతో క్షత్రియ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనిపించారు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ నందు ఎస్ నిర్ణయ శ్రీ 1000 మార్కులకు గాను 994, ఏ వైష్ణవి 990 ఎస్ రిషిక 990, బైపీసీ విభాగంలో మసియా ఫాతిమా 987 సిహెచ్ సంతోషిని 985 మరియు సి ఈ సి లో తనిష్క కుమారి 986 మార్కులు సాధించారు.అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానం మార్కులు సాధించారు. అభినయ 465 సానియా 465 సుమయ్య మహావిశ్ 465 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో అబ్దుల్ ముదస్సిర్ 436 నిస్సి 436 ఈ ప్రాణం 436 కే అనిష్ 435 మరియు కె శ్రీ వల్లి 435 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను కే ఇలిషా రాణి 485 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ సెక్రెటరీ అల్జాపూర్ దేవేందర్ వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ కోశాధికారి గంగాధర్ డైరెక్టర్ వీరేంద్ర ప్రిన్సిపల్ ఎస్ నాగేశ్వరరావు మరియు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

# ఆర్టీజన్ ,అన్మాండ్, మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

– సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్..

మేకార్తి దినపత్రిక



ఆర్టిజన్ కార్మికులతో చర్చించి తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ ముదాం అరుణ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఈ కార్యాలయం ముందు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఆర్టీజన్ కార్మికులను కలిసి మద్దతు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేస్తామని, విద్యార్హతను బట్టి ఉద్యోగాలు కల్పిస్తామని, స్పాట్ బిల్లర్లకు జీవో నంబర్ 11 ప్రకారం వేతనాలు అందజేస్తామని తదితర అనేక రకాల హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇంకా సమస్యల పరిష్కరించకుండా ఆర్టిజన్లతో వెట్టి చాకిరీ చేయించడం సరైనది కాదన్నారు. కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మె గురించి,వారిని పిలిచి మాట్లాడకుండా సమస్య పరిష్కరించకుండా పర్మినెంట్ ఉద్యోగులతో పనులు చేయిస్తూ సమ్మె నిర్వీర్యానికి ప్రయత్నించడం అన్యాయం అన్నారు. తక్షణమే ఆర్టిజన్ల ను చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలను పరిష్కరించాలని వారి సమస్యల పరిష్కారం అయ్యేదాకా వారికి అండగా సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు చేసే కార్యక్రమాలలో.భాగస్వామ్యమవుతామని తెలిపారు. సమ్మెలో సునీల్ నాంపల్లి రవి ప్రతాప్ రాజు స్వామి కిరణ్ రఘు సాగర్ సిఐటియు నాయకులు ఆర్టిజన్ అన్మాండ్ మీటర్ రీడింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీబీపేట్ కేజీబీవీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 75 శాతం ద్వితీయ సంవత్సరం 86 శాతం..

మేకార్తి దినపత్రిక

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలో ఇంటర్ ఫలితాల్లో బీబీపేట కేజీబీవీ విద్యార్థులు సాధించిన ఫలితాలను ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి వెల్లడించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం హిమాని 954, ప్రథమ సంవత్సరం నిహారిక 413 మార్కులు సాధించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం నందిని 813, ప్రథమ సంవత్సరం అక్షిత 399 టాప్ మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 75 శాతం, ద్వితీయ సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.




PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com